క్లుప్తంగా

బాధ్యతలు చేపట్టిన సీఐ



వెంకటాపురం(కె): వెంకటాపురం(కె) సీఐగా బండారి కుమార్ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న శివప్రసాద్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో బండారి కుమార్‌ను నియమించారు. దీంతో ఆదివారం ఆయన విధుల్లో చేరి మాట్లాడారు. శాంతి భద్రతల విషయంలో రాజీ లేదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పారిశుద్ధ్య పనులు



వెంకటాపురం(కె): మండల పరిధిలోని బోధాపురంలో ఆదివారం ఎంపీడీఓ బాబు, తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మె చేస్తుండటంతో ప్రైవేట్ వ్యక్తులతో గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. నిల్వ ఉన్న నీటిని తొలగించారు.

పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని ఊరట్టం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటి నరసింహులు కుమారుడు జశ్వంత్ ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజాఫర్, తాడ్వాయి సర్పంచ్ సునీల్ దొర, జిల్లా సీనియర్ నాయకులు లచ్చుపటేల్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండల పెరిక సంఘం నూతన కమిటీని ఆదివారం జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా చింతం కిరణ్, ప్రధాన కార్యదర్శి బోడకుంట్ల అశోక్, ఉపాధ్యక్షులుగా వనపర్తి శ్రీనివాస్, సూరం నాగరాజు, కార్యదర్శి బోడకుంట్ల అశోక్, పనస శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చింతం కిరణ్ మాట్లాడుతూ.. అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పటిష్టతకు నిత్యం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై అరుణ్



పలిమెల: ఎస్పీగా నూతనంగా నియమితులైన కరుణాకర్‌ను పలిమెల ఎస్సై అరుణ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జీపీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి



వాజేడు: సమ్మె చేస్తున్న కార్మికులు



వెంకటాపురం(ఎం)లో..

ఎస్ఎస్ తాడ్వాయి : గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే నెరవేర్చాలని ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సీతక్క మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 18 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, బీమా సదుపాయం కల్పించాలని. ప్రతి నెలా వేతనాలు సమయానికి అందించాలన్నారు. గ్రామాల్లో వ్యర్థాలను తొలగించి పరిశుభ్రతగా తీర్చిదిద్దుతున్న కార్మికులను ప్రభుత్వం సేవకులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీతక్కకు జీపీ కార్మికులు వినతిపత్రం అందించి, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



ఎస్ఎస్ తాడ్వాయి: సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

వెంకటాపురం(కె): గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వ రోజూ కొనసాగింది. సమ్మెకు బీఎస్‌ఎం నాయకులు సంఘీభావం తెలిపారు.

సమ్మెకు ఐజేయూ నాయకులు సంఘీభావం

వెంకటాపురం(ఎం): సమస్యలు పరిష్కారించాలని కోరుతూ గత 18 రోజులుగా పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్, నాయకులు రంగిశెట్టి రాజేందర్, తీగల యుగెందర్, కేతిరి బిక్షపతిలు సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వాజేడు: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం కొనసాగింది. వాజేడు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకులు

వెంకటాపురం(ఎం): యువత రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్సై తాజుద్దీన్ పిలుపునిచ్చారు. మండలంలోని పాలంపేట గ్రామంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుర్ర రజిత, ఎస్సై తాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సేకరించిన 27 యూనిట్ల రక్తాన్ని ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డోలి రజిత, డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్, పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్, డాక్టర్ భవ్య, ఎల్‌టీ ఎన బోతుల కృష్ణ, ఎఎన్ఎంలు స్వర్ణలత, సూర్యకాంతం, బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్లు సతీష్‌కుమార్, జయసుధ, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

మల్హర్: మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలని తాడిచర్ల వార్డు సభ్యుడు బండి స్వామి డిమాండ్ చేశారు. మండలంలోని తాడిచర్ల హనుమాన్ సెంటర్ వద్ద బండి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో కుకి గిరిజన మహిళలపై లైంగిక దాడి చేసి హత్య చేయడం దారణమన్నారు. సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సదానందం, కిషన్, పోషాలు, మొగిలి, కిష్టయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు

రామదాసు ఆశయాలను కొనసాగించాలి

ములుగు రూరల్: పీడిత ప్రజల విముక్తి కోసం సుదీర్ఘంగా పోరాడిన మహోన్నత నేత వీరపనేని రామదాసు ఆశయాలను కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండలం పస్రాలో రామదాసు వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకుడు తీగల ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య హాజరై మాట్లాడారు. రామదాసు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినప్పటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు పార్టీలో అనేక పోరాటాలు చేపట్టారని అన్నారు. లక్నవరం సరస్సు సమస్యలపై, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నిరంతరం పోరాటం చేశారని అన్నారు. మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు బాధ్యులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూడి కృష్ణారెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, అంబాల పోషాలు, సాంబశివ, రాజేందర్, చిట్టిబాబు, దావూద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

గుడుంబా స్వాధీనం



నిందితుడు, గుడుంబాను చూపిస్తున్న పోలీసులు

టేకుమట్ల(రేగొండ): అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు ఆదివారం రేగొండ మండలంలోని లింగాల క్రాస్ వద్ద, భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి క్రాస్ వద్ద పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్ తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. బొబ్బలోనిపల్లికి చెందిన బానోతు రాజ్‌పతి, చిట్యాల మండలం, భౌసింగ్‌పల్లికి చెందిన అజ్మీరా రాజ్‌కుమార్ గుడుంబాను తరలిస్తుండగా మొరంచపల్లి, రేగొండ మండలంలోని లింగాల క్రాస్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద 15లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రఘుపతి, కానిస్టేబుళ్లు విష్ణు, ముజాఫర్ ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఇళ్ల స్థలాల విషయంలో కలెక్టర్‌తో మాట్లాడుతా..
- ఎమ్మెల్యే సీతక్క



ములుగు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు/ములుగు రూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ప్రథమ మహాసభకు సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ మెంబర్ దాసరి క్రిష్టారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సీతక్క మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో రాహుల్‌గాంధీ, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సానుకులంగా ఉన్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో నూతన కలెక్టర్ ఇలా త్రిపాఠితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కలం కార్మికులకు అండగా ఉంటామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ఎండీ షఫీ హమ్మద్ ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా చిదిరాల వాసుదేవ్, కోశాధికారిగా బైకాని నట్రాజ్, ఉపాధ్యక్షులుగా గంపల శివ, బేతి సతీష్, చింతల దేవేందర్, ధర్మపురి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దుర్గారావు, హరికృష్ణ, చుంచు రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్, నరేష్, సంపత్, సాయిపవన్, నర్సింహరావు, నాగరాజు, గోల్కొండ రాజు, వాసుదేవరెడ్డి, నగేష్, ప్రభాకర్, కోమురయ్య, చిన్న పత్రికల అధ్యక్షుడిగా ఈసంపల్లి సురేందర్, ఉపాధ్యక్షుడిగా కేతిరి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బత్తిని వెంకట్, కోశాధికారిగా గొల్లపల్లి శ్రీనివాస్, దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్‌గా జాలిగం శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా గాసుల పవన్‌ను ప్రకటించారు. అంతకుముందు సీతక్కను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో 250 మంది జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం



మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పద్మశాలీలు

భూపాలపల్లి అర్బన్: పట్టణంలోని సుభాష్‌కాలనీ ఆదర్శ పద్మశాలి సహకార సంఘం ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీహాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు దుబాయ్ రాజయ్య అధ్యక్షతన మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు అందరూ సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘం ప్రాథమిక సభ్యులందరినీ ఘనంగా సన్మానించి మార్కండేయ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి కూచన కిషన్ ప్రసాద్, కుసుమ కృష్ణమోహన్, కొండ శ్రీనివాస్, విక్రమ్, తిరుపతి, రమేష్, రంజిత్, భాస్కర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

భూపాలపల్లి అర్బన్: రానున్న ఎన్నికలకు వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్‌లపై జిల్లా కేంద్రంలో ఆదివారం అవగాహన కల్పించారు. ప్రత్యేక వాహనంలో యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి సంపూర్ణచారి, కానిస్టేబుల్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

మొగుళ్లపల్లి: ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జీఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని అమ్మగార్డెన్‌లో ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నామన్నారు. రెండు సంవత్సరాల నుంచి ఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా జిల్లాలో మాత్రమే డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, సంపల్లి నర్సింగారావు, కొరికిశాల సర్పంచ్ దానవేణి రాములు, దేవునూరి కుమార్, ముడుపు రవి, మంగళపల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌతమ్‌రెడ్డి

ఉచిత వైద్యశిబిరం

టేకుమట్ల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జనసేన జిల్లా నాయకులు ఆకుల సుమన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మైగా వెద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, జనసేన నాయకులు మహిపాల్‌రెడ్డి, మల్లికార్జున్, మనోహర్, ప్రవీణ్, అరవింద్, మధూకర్, వినయ్, ప్రసాద్‌సాయి, తదితరులు ఉన్నారు.

పేరుకే పలిమెల మండలం!

- కార్యకలాపాలన్నీ ఉమ్మడి మండలం నుంచే..
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



పలిమెలలో నిరుపయోగంగా ఉన్న మండల సమీకృత భవనం

పలిమెల: పలిమెల మండలం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మండల పరిపాలన గత ఉమ్మడి మండలం కేంద్రమైన మహదేవపూర్‌లోని కొనసాగుతోంది. ప్రజలు అనేక వ్యయప్రయాసాలకు ఓర్చుకొని తప్పని పరిస్థితుల్లో మహదేవ్‌పూర్‌కు వెళ్లి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగని పలిమెల మండలం ఎందుకని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్య శాఖలన్నీ అక్కడే..

ప్రజలకు అవసరమైన ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు వ్యవసాయ, విద్యాశాఖ కార్యాలయాలు పూర్తిగా మహదేవ్‌పూర్ మండల కేంద్రంగానే కొనసాగుతున్నాయి. కార్యాలయాలను కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించినప్పటికీ అనతికాలంలోనే ఆఫీసులన్నింటికీ మండల కార్యాలయాల సమీకృత భవనంతో పాటు పీహెచ్‌సీ ఏర్పాటు చేయడానికి అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి ప్రత్యేక చొరవతో నిర్మించారు. అయినప్పటికీ కార్యాలయాలకు రక్షణ లేదనే కారణంతో ఆఫీసులన్నింటిని మహదేవపూర్ నుంచే కొనసాగిస్తూ అధికారులు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పైగా పీహెచ్‌సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అప్పటి కలెక్టర్ వెల్లడించారు. దీంతో ప్రజలు సైతం ఆస్పత్రి నిర్మాణానికి విరాళాల రూపంలో నిధులు సమీకరించారు. అయినా ఆస్పత్రి నిర్మాణం మొదలు పెట్టకుండా కలెక్టర్ బదిలీ కావడంతో అధికారులు అక్కడే వదిలేశారు.

సర్టిఫికెట్లకు ఇబ్బందులు..

మండల ప్రజలకు కులం, ఆధాయం, తదితర సర్టిఫికెట్లు కావాలంటే వందలాది రూపాయలు వెచ్చించి మహదేవపూర్ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో కనీసం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లేకపోవడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద అధిక రుసుం చెల్లించి వైద్యం చేయించుకుంటున్నారు. మండల ఏర్పాటు అనంతరం కొద్ది రోజులు ప్రజావాణిలో భాగంగా అధికారులు మండలానికి వచ్చినప్పటికీ, నేడు అధికారులు రాక కనుమరుగైంది. జెండా ఆవిష్కరణలో జనరల్ బాడీ విజిటింగ్‌ల కోసం తప్పా అధికారులు మండలానికి రావడమే మానేశారు. దీంతో ప్రజలకు ఎలాంటి అవసరమున్న అధికారుల కోసం మహదేవ్‌పూర్‌కు వెళ్లాల్సిందే.



మహదేవపూర్‌లో కొనసాగుతున్న పలిమెల తహసీల్దార్ కార్యాలయం

ప్రధాన శాఖలకు ఇన్‌చార్జ్‌లే..

కార్యాలయాలతో పాటు ప్రధాన శాఖలైన తహసీల్దార్, ఎంపీడీఓ, మండల వ్యవసాయాధికారి, మండల విద్యాశాఖ అధికారులు ఇన్‌చార్జ్‌లు కావడంతో పరిపాలన కుంటుపడుతుంది. కింద స్థాయి ఉద్యోగులకు ఇన్‌చార్జ్‌లుగా అదనపు బాధ్యతలు ఇవ్వడంతో వారి పనులతో పాటు అదనపు బాధ్యతలతో పని భారం పెరగడంతో విధులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారు.

అక్రమ వ్యాపారాలకు పాల్పడితే చర్యలు

గూడూరు: గ్రామాల్లో అనుమతిలేకుండా వాహనాలు కల్గి ఉన్నా, అక్రమ వ్యాపారాలకు పాల్పడినా పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని గూడూరు ఎస్సై బి. రాణాప్రతాప్ అన్నారు. మండలంలోని పాటిమీదితండా, లక్ష్మీపురం గ్రామాల్లో ఆదివారం గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసులు ఇంటింటినీ సోదా చేశారు. అక్రమంగా పట్టుబడిన వాటిని సీజ్ చేశారు. మద్యం సీసాలు, 5క్వింటాళ్ల నల్లబెల్లం, 15కిలోల పటిక, 35లీటర్ల గుడుంబా, సరైన పత్రాలు లేకుండా ఉన్న ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 2వేల లీటర్ల బెల్లం పానకం అక్కడే ధ్వంసం చేశారు. ముగ్గురు ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మహదేవపూర్: మైనారిటీలకు పూర్తి సబ్సిడితో రూ.లక్ష సాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడంతో ఆదివారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి మైనారిటీలు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అలీమ్‌ఖాన్, మకుబుల్, ఇబ్రహం, రాకేష్, మజహర్ తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పుట్ట మధుకు సన్మానం

మల్హర్: బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధును మున్నూరు కాపు సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మహనీయుల జన్మస్థలాల సందర్శనలో భాగంగా లండన్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మ్యూజియాన్ని మధు సందర్శించి, తిరిగి మంథనికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మంథనిలోని అతడి నివాసంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు భాద్రపు సమ్మయ్య ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల సంపత్, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పగాడల నారాయణ, రామిడి గట్టయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘం ముత్యాలమ్మ తల్లి ఆటో యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల అధ్యక్షుడు లింగం పల్లి శ్రీనివాస రావు, ఎంపీపీ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. యూనియన్ ప్రెసిడెంట్ తాడిచెట్టు రాజన్న జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో హేమసుందర్, జలింగం పల్లి లక్ష్మిపతి ఉన్నారు.